


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 175, పేజీలు - 08
ఆదివారం, డిసెంబర్ 7, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం అభినందనీయం

**నారా లోకేశ్‌పై పవన్ కల్యాణ్ ప్రశంసలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సంస్కరణల ప్రక్రియలో తల్లితండ్రులను,

2లో..



## తెలంగాణను దేశంలోనే
# మొదటి స్థానంలో నిలబెడతాం

### నల్గొండ జిల్లా దేవరకొండలో సీఎం రేవంత్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మాడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



**నిరుపేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం**

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివృద్ధి మాడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామని అన్నారు.'రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుంది. తెలంగాణలో నిరుపేదలకు ఇస్తున్న సన్నబియ్యం దేశంలోని ఏ ఇతర

2లో..

## మా స్నేహంపై ఎవరికీ
# వీటో అధికారం లేదు

### అమెరికాకు జైశంకర్ పరోక్ష సందేశం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్ తన భాగస్వాములను ఎంచుకునే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉందని, తమ దేశ సంబంధాలపై ఏ దేశానికీ 'వీటో' అధికారం లేదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజా భారత పర్యటన నేపథ్యంలో, ఈ పరిణామం అమెరికాతో సంబంధాలను క్లిష్టతరం చేస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గడిచిన 70-80 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా అనేక భౌగోళిక, రాజకీయ మార్పులు చోటుచేసుకున్నప్పటికీ,

2లో..

## పరకామణి చోరీ చిన్న దొంగతనమా.?
# సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?

### - సీఎం చంద్రబాబు ఫైర్

- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు

అమరావతి (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా

2లో..



## ప్రపంచానికే రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్

### - అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుంది అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు.గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు,

2లో..

## మీలో పారేది
# తెలుగోడి రక్తమే అయితే

- రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం
- పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ
- ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ
- ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ ఎంపీల మీద మరోసారి విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్ర హక్కుల గురించి, విభజన హామీల ఎంపీలు ప్రశ్నించడం లేదని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల సుదీర్ఘ ట్వీట్ చేశారు. పార్లమెంట్ శీతాకాల

2లో..




## హైదరాబాద్‌లో హారన్ మోతకు చెక్

### - 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' విధానం

- శబ్ద కాలుష్యాన్ని నియంత్రించే వినూత్న విధానం - హారన్ శబ్దం పెరిగితే ఆటోమేటిక్‌గా పెరిగే రెడ్ సిగ్నల్ సమయం
- హైదరాబాద్‌లోనూ ఈ విధానం అమలు చేయాలని పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో వాహనదారుల ఓపికకు పరీక్ష ఎదురవుతుందనే చెప్పాలి. ముఖ్యంగా ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఎరుపు సిగ్నల్ పడిన వెంటనే వెనక ఉన్న వాహనదారులు అదే పనిగా హారన్ మోగించడం సర్వసాధారణంగా మారింది. ఈ ధోరణి కారణంగా నగరంలో శబ్ద కాలుష్యం ఆందోళనకరంగా పెరుగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల ప్రకారం నివాస ప్రాంతాల్లో ఉదయం 55 డెసిబుల్స్, రాత్రి 45 డెసిబుల్స్ కంటే శబ్ద తీవ్రత ఉండకూడదు.




సున్నిత ప్రాంతాలైన ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో ఈ పరిమితి ఉదయం 50 డీబీ, రాత్రి 40 డీబీకి మించకూడదు. కానీ హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో ఈ పరిమితి క్రమంగా పెరుగుతూ పోతోంది.ముఖ్యంగా నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన

2లో..

## హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో
# 'ఆపరేషన్ కవచ్'

**రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో 'ఆపరేషన్ కవచ్' పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కమిషనరేట్ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేసే దిశగా, రాత్రి 10 గంటల నుంచి 'ఆపరేషన్ కవచ్' పేరుతో నగరవ్యాప్తంగా విస్తృతమైన నాకాబందీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ చరిత్రలోనే మొదటిసారి దాదాపు 5,000 మంది పోలీసు సిబ్బంది

2లో..

## వైజాగ్ వన్డేలో టీమిండియా
# ఘన విజయం

### - 2-1 తేడాతో వన్డే సిరీస్ కైవసం




విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. 271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని

2లో..

## 'ఎస్ఐఆర్'లో
# తప్పుడు వివరాలు

### - దేశంలోనే ఉత్తరప్రదేశ్‌లో తొలి కేసు నమోదు



లక్నో (ప్రశ్న న్యూస్) ఉత్తరప్రదేశ్ పోలీసులు ఓటరు జాబితా నవీకరణ (ఎస్ఐఆర్) సమయంలో సమర్పించిన ఫారమ్‌లలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఒక కుటుంబంపై మొట్టమొదటిసారిగా కేసు నమోదు చేశారు. రాంపూర్‌కు చెందిన ఒక సూపర్‌వైజర్

2లో..

## ప్రతి రంగంలో మహిళలు
# తమదైన ముద్ర వేస్తున్నారు

### - భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర పెరిగిందన్న మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచం ఆర్థిక మందగమనం గురించి మాట్లాడుతున్న ప్రస్తుత తరుణంలో మన దేశం వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మహిళలు ప్రతి రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, భారతదేశ అభివృద్ధిలో నారీశక్తి పాత్ర గణనీయంగా పెరిగిందని, దీని ఫలితాలు ఇప్పటికే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు.

2లో..

## విద్యా వ్యవస్థలో మార్పులు
# తీసుకురావడం అభినందనీయం

ఉపాధ్యాయులను భాగస్వాములను చేసేందుకు నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్' ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఇటువంటి ఓసమావేశాల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రిగా లోకేశ్ చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ వ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్ జరగడం తెలిసిందే. చిలకలూరిపేటలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అందుకు గాను పవన్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో స్పందిస్తూ పవన్ కల్యాణ్ పై విధంగా అభినందనలు తెలిపారు.

## తెలంగాణను దేశంలోనే
# మొదటి స్థానంలో నిలబెడతాం

రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. సన్నబియ్యం పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది'అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

### ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం

'పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం. గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసుకుందాం'అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.'ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం'అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో ఉంది

'తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి పలు పనులకు శంకుస్థాపనలు చేశారు.
- 13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం.
- 2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు.
- 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు.
- 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ – అభివృద్ధి పనులు.
- 2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు.

11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మా స్నేహంపై ఎవరికీ వీటో అధికారం లేదు

భారత్–రష్యా మధ్య సంబంధాలు అత్యంత స్థిరంగా కొనసాగాయని జైశంకర్ అన్నారు. ఇతర దేశాలతో రష్యాకు, అలాగే వేరే దేశాలతో భారత్‌కు సంబంధాలలో హెచ్చుతగ్గులు ఉన్నా, భారత్–రష్యా బంధం మాత్రం నిలకడగా ఉందని గుర్తుచేశారు. రష్యా పట్ల భారత ప్రజల్లో కూడా ఒక ప్రత్యేకమైన భావన ఉందని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ విధానం అంటే ఇతరులను సంతోషపెట్టడం కాదని, దేశ ప్రయోజనాలకు అనుగుణంగా నిలబడటమని ఆయన గట్టిగా చెప్పారు. ప్రపంచంలో వీలైనంత ఎక్కువ దేశాలతో సహకారం కొనసాగించడం, భాగస్వాములను ఎంచుకునే స్వేచ్ఛను కలిగి ఉండటం భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని వివరించారు. అదే సమయంలో అమెరికాతో సంబంధాల విషయంలో ఎలాంటి సమాచార లోపం లేదని, త్వరలోనే వాషింగ్టన్‌తో కీలక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఆ ఒప్పందం విషయంలో భారత రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో హారన్ మోతకు చెక్

గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్యారడైజ్ సెంటర్లలో శబ్ద తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. కొన్ని సందర్భాల్లో ఈ ప్రాంతాల్లో శబ్ద తీవ్రత ఏకంగా 110 డెసిబుల్స్‌ను కూడా దాటినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇది దీర్ఘకాలంలో వినికిడి లోపం, ఒత్తిడి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ నేపథ్యంలో, హారన్ మోగించడాన్ని నియంత్రించడం అత్యవసరం. శబ్ద కాలుష్యం అధికంగా ఉన్న నగరాల్లో ముంబయి ఒకటి. దీనిని నియంత్రించేందుకు, ముంబయి ట్రాఫిక్ విభాగం 2020లో వినూత్నమైన 'హాంక్ మోర్ వెయిట్ మోర్' అనే విధానాన్ని అమలు చేసింది. ఈ పద్ధతి చాలా ఆసక్తికరంగా, ప్రభావవంతంగా ఉంది.(ఈ విధానంలో ట్రాఫిక్ కూడళ్ల వద్ద ప్రత్యేక సౌండ్ సెన్సర్‌లను అమరుస్తారు. ఎరుపు సిగ్నల్ పడినప్పుడు, ఎవరైనా వాహనదారులు అనవసరంగా అధికంగా హారన్ మోగిస్తే, ఈ సెన్సర్‌లు ఆ శబ్దాన్ని గుర్తిస్తాయి. శబ్ద తీవ్రత నిర్ణీత పరిమితిని మించితే ఆటోమేటిక్‌గా రెడ్ సిగ్నల్ సమయం దానంతట అదే ఎక్కువ సెకన్లకు పెరుగుతుంది. శబ్ద తీవ్రత నియంత్రణలోకి వచ్చి తగ్గుముఖం పడితేనే గ్రీన్ సిగ్నల్ పడుతుంది. ఈ వినూత్న నిర్ణయం కారణంగా ముంబైలోని ఆయా కూడళ్లలో హారన్ మోగించడం ఏకంగా 60 శాతం మేర తగ్గింది. ఈ పద్ధతిని అమలు చేసిన తొలి నగరంగా ముంబై గుర్తింపు పొందింది.ముంబై తరహాలో బెంగళూరు కూడా ఈ ఏడాది జూన్‌లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేసి, సానుకూల ఫలితాలను పొందింది. దురదృష్టవశాత్తు దేశంలోనే అత్యధిక శబ్ద కాలుష్యం ఉన్న టాప్–5 నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉంది. ముంబై, బెంగళూరు నగరాల విజయాలను దృష్టిలో ఉంచుకుని.. హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్లలో కూడా ఈ 'హాంక్ మోర్.. వెయిట్ మోర్' విధానాన్ని తీసుకువస్తే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ టెక్నాలజీ ఆధారిత పరిష్కారం ప్రజలలో మార్పు తీసుకొచ్చి, శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంలో దోహదపడుతుందని చెబుతున్నారు.

## హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ కవచ్'

పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు సంయుక్తంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రజా భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర పౌరులందరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రతి రంగంలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు

వలస పాలన నాటి మూలాలను పూర్తిగా వదిలించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు.

భారతదేశం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా భారత్ ఎదుగుతోందని మోదీ పేర్కొన్నారు. 2025లో ప్రభుత్వం సాధించిన మైలురాళ్లలో ప్రత్యక్ష పన్ను వ్యవస్థలో భారీ సంస్కరణలు ఒకటని ఆయన అన్నారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదని గుర్తు చేశారు.

# 'ఎస్ఐఆర్'లో తప్పుడు వివరాలు

ఫిర్యాదు మేరకు, బీఎన్ఎస్ చట్టం, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. రాంపూర్ నివాసితురాలైన నూర్జహాన్, ఆమె ఇద్దరు కుమారులు అమీర్ ఖాన్, డానిష్ ఖాన్ చాలాకాలంగా దుబాయ్, కువైట్‌లలో నివసిస్తున్నారు.

ఓటరు జాబితా నవీకరణ కోసం చేపట్టిన ఫారమ్‌లో నూర్జహాన్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఆమె తన కుమారులు రాంపూర్‌లోనే నివసిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా, ఫోర్జరీ చేసిన సంతకాలు కలిగిన పత్రాలను బూత్ స్థాయి అధికారికి సమర్పించింది. ఎస్ఐఆర్ వివరాలను డిజిటలైజేషన్ చేస్తున్న సమయంలో నూర్జహాన్ ఇచ్చిన సమాచారం తప్పు అని అధికారులు గుర్తించారు. ఆమె తన కుమారుల సంతకాలను ఫోర్జరీ చేసిందని కూడా గ్రహించారు. ఈ నేపథ్యంలో నూర్జహాన్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. 'ఎస్ఐఆర్' ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కేసు నమోదు కావడం దేశంలోనే ఇది మొదటిసారి.

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా.?
# సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?

ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. "బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

### నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. "ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

### రాజధాని పనుల్లో వేగం.. విద్యారంగంలో మార్పులు

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

# ప్రపంచానికే రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్

ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

### - అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని...గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది.తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

### ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ

2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పుకొచ్చారు.సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### దేశ విదేశాల నుంచి ప్రతినిధుల హాజరు

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలిరానున్నారు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రెండు రోజులపాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరుగుతాయి.ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ–సెమీకండక్టర్లు, హెల్త్, ఎడ్యుకేషన్, టూరిజం, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహం, గిగ్ ఎకానమీ, సామాజిక సంక్షేమం, స్టార్టప్‌లు వంటి విభిన్న రంగాలపై చర్చలు ఉంటాయి అని తెలిపారు.

### వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్ తలపించేలా సదస్సు

'దావోస్‌లో ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరగాలని ముఖ్యమంత్రి స్వయంగా ఈ సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఈ సదస్సు వేదికలో రెండో రోజున డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరిస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ఈ డాక్యుమెంట్లో పొందుపరిచారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు.

# మీలో పారేది
# తెలుగోడి రక్తమే అయితే

సమావేశాల్లో రాష్ట్ర హక్కుల మీద రాష్ట్ర ఎంపీలు ఎవరైనా మాట్లాడుతారని ఎదురు చూస్తున్నామన్న వైఎస్ షర్మిల. ఈ సమావేశాల్లో కూడా మన ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారని సెటైర్లు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడితే పోటీపడి చప్పట్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు నెరవేరక 11 ఏళ్లు దాటిందని ఈ విషయం ఎంపీలకు గుర్తుకు ఉందో లేదో తెలియడం లేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు.ఎంపీలకు ఈ విషయం గుర్తు ఉన్నప్పటికీ గుర్తు లేనట్లు నటిస్తున్నారో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఎంపీలకు సొంత ప్రయోజనాలు ముఖ్యమయ్యాయని విభజన హామీలు, హక్కుల కంటే మోదీ గారి మెప్పు వీరికి మిన్నగా మారిందని మండిపడ్డారు. ఎంపీలుగా డిల్లీలో పదవులు అనుభవిస్తున్న వారు పేరుకు మాత్రమే వేరు వేరు పార్టీలకు చెందిన ఎంపీలని నిజానికి రాష్ట్ర ఎంపీలు బీజేపీకి బినామీలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వీరంతా మోడీ చేతుల్లో రబ్బర్ స్టాంపులుగా మారిపోయారని బీజేపీ చేతిలో ఎంపీలు కీలుబొమ్మలయ్యారని మండిపడ్డారు. బీజేపీ బిల్లులకు గొర్రెల్లా తల ఊపడం తప్పా ఎంపీలకు ఏమి చేతకాదని షర్మిల ఆరోపించారు."విభజన హామీలు అనేవి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన చెక్కు లాంటిది. 2014లోనే విభజన హామీల విలువ 5 లక్షల కోట్లు. చెక్కు మన చేతిలో ఉంది. దాని మనం ఎన్ క్యాష్ చేసుకోలేకపోతున్నాం. పార్లమెంట్ వేదికగా హామీల కమిటీ అమరావతికి కేంద్రం సహాయం చేయలేదని చెప్పినా పోలవరం ఎత్తు ఇక 41 మీటర్లే అని లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్తున్నా, విభజన హామీల్లో ఇప్పటి వరకు 5 శాతం కూడా అమలు కాకపోయినా, మౌనం వహిస్తూ మన ఎంపీలు గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముతున్నారు. " అంటూ వైఎస్ షర్మిల ఏపీ ఎంపీలపై మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 25 మంది లోక్ సభ ఎంపీలు,11 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. రాజధాని అంశం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం పోర్ట్, బుందేల్ ఖండ్ తరహాలో వెనుక బడిన 7 జిల్లాలకు ప్యాకేజీ, విశాఖ, విజయవాడలో మెట్రో రైలు, విశాఖ రైల్వే జోన్, చెన్నై–విశాఖ ఇండస్ట్రియల్ కారిడార్ మీద కేంద్రాన్ని ప్రశ్నించాలని షర్మిల డిమాండ్ చేశారు. 11 ఏళ్లు అయినా విభజన హామీల్లో 10 శాతం కూడా అమలు కాలేదని ఇంత మోసం జరుగుతుంటే ఎంపీలు గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారని మండిపడ్డారు.
ఆంధ్రప్రదేశ్ ఎంపీలు నిజంగా తెలుగు బిడ్డలు అయితే మీలో పారుతున్నది తెలుగు వాడి రక్తమే అయితే ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞతాభావం మీకుంటే విభజన హామీల మీద నోరు విప్పాలంటూ ఆంధ్రప్రదేశ్ ఎంపీలను వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ ఎంపీలు, బీజేపీకి మద్దతుగా నిలుస్తూ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపణలు చేస్తున్నారు. ఏపీలో ప్రతిపక్షమనేదే లేకుండా పోయిందని అన్ని పక్షాలు బీజేపీకి అనుకూలంగా తయారయ్యాయని షర్మిల విమర్శిస్తున్నారు.

# వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం

అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. జైస్వాల్ స్కోరులో 12 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 39.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, దక్షిణాఫ్రికాను 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ చేసింది. సఫారీ జట్టులో ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ బవుమా (48) ఫర్వాలేదనిపించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించారు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# రాజమౌళిపై చర్యలకు తాత్సారమేల




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వారణాసి టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో హనుమంతుడిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిపై నవంబర్ 17 న సరూరనగర్ పోలీస్ స్టేషన్ లో రాష్ట్రీయ వానరసేన సభ్యులు ఫిర్యాదు చేసి హనుమంతుని పై రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని,హిందూ దేవతలను అవమానించే ధోరణిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన డిమాండ్ చేసింది. అయితే ఈ రోజు వరకు కూడా కాలయాపన చేస్తూ సరూర్‌నగర్ ఇన్స్పెక్టర్ గారు చర్యలు తీసుకోకపోవడంతో,ఈ రోజు రాచకొండ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు సమర్పించినట్లు రాష్ట్రీయ వానర సేన సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు.

# బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన గద్దల రవికుమార్



**మేడిపల్లి(ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఘట్కేసర్ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దల రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో అణగారిన వర్గాలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌబ్రాతృత్వం కోసం పోరాటం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ ఈ దేశానికి దిశా దశ నిర్దేశం చేసిన గొప్ప దార్శనీకుడని కొనియాడారు.ఇందులో దళిత సంక్షేమ సంఘం నాయకులు, సామాజిక వాదులు, నాయకులు తదితరులు పాల్గన్నారు.

## రత్నంపేటలో అంబేద్కర్ వర్ధంతి : ఘన నివాళులు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, రత్నంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో పూలమాల వేసి గౌరవప్రదంగా ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వపు మహామేధావి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, కులవివక్ష పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామాభివఅద్ధి పట్ల నిజాయితీ, నిబద్ధత కలిగిన అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, చిలువేని రాజు, శ్రీకాంత్, మారా రంజిత్ కుమార్, ర్యాగల లచ్చయ్య, ఇటిక్యాల వీరేశం,గడ్డి మైపాల్ తదితరులు పాల్గన్నారు.

## ఈనెల 21 లోకదాలత్ విజయవంతం చేయండి.

మంచిర్యాల, : ఈ నెల డిసెంబర్ 21 ఆదివారం జరిగే లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని లక్షెటిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కోరారు. శనివారం లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన కోఆర్డినేట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ లోక్ ఆదాలత్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దేవాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
## బస్సుల ఢీ, ప్రయాణికులకు స్వల్ప గాయాలు

బెల్లంపల్లి, : ఆదిలాబాద్ జిల్లా మావల సమీపంలోని దేవాపూర్ ఎక్స్ రోడ్డు జాతీయ రహదారిపై డిసెంబర్ 6న ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న మహారాష్ట్ర బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, వెనుక వస్తున్న ఆర్టీసీ ట్రావెల్స్ బస్సు, ఆ తర్వాత మరో బస్సు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బస్సుల ముందు భాగం దెబ్బతింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు, కానీ ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన

# కాంగ్రెస్ నాయకుల ఘన

పరకాల, : హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు కోయడా శ్రీను, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి

## – కాంగ్రెస్ నేతల నివాళులు

స్టేషన్‌ఘన్‌పూర్, : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ (వెస్ట్) నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు హనుమకొండ డీసీసీ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని డీసీసీ భవన్‌లో నిర్వహించారు.

# కవిత మాలోత్ మానవత్వం

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సత్వర సాయం

మహబూబాబాద్, : మహబూబాబాద్ జిల్లాలో నెల్లికుదురు నుంచి మహబూబాబాద్ వెళ్లే దారిలో బంజార సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని భారాస జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కవిత మాలోత్ గమనించి వెంటనే స్పందించారు. ఆమె తక్షణమే అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన వ్యక్తిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. కవిత మాలోత్ చూపిన మానవతా దృక్పథం స్థానికుల ప్రశంసలు అందుకుంది.

## కాంగ్రెస్ నాయకురాలు

# స్వప్న శ్రీనివాస్ బిఆర్ఎస్ లో చేరిక

డోర్నకల్, : వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, సొసైటీ డైరెక్టర్ కొడగాని స్వప్న శ్రీనివాస్, పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ లో చేరారు. ఈ చేరిక ఉమ్మడి వరంగల్ జిల్లా, పరకాల ప్రాంతంలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా కారు నడిపిన

# ఎల్బీ కాలేజ్ ప్రిన్సిపాల్.. ఘోర ప్రమాదం

పాలకుర్తి, : హనుమకొండ కొత్తూరు జెండా మార్కెట్ వద్ద ఎల్బీ కాలేజ్ ప్రిన్సిపల్ మదన్మోహన్ అతివేగంగా కారు నడపడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఆయన కారు రెండు బైకులను ఢీకొట్టడంతో ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉండగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రిన్సిపల్ మదన్మోహన్ ను అదుపులోకి తీసుకున్నారు.

## శ్రీ వైకుంఠాపురంలో

# సుదర్శన నరసింహ హోమం

సంగారెడ్డి, : సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠాపురంలో శనివారం సుదర్శన నర్సింగ్ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు వర్ధాచార్యులు ఈ హోమ కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు పెద్ద ఎత్తున 'జై శ్రీమన్నారాయణ' అంటూ నామస్మరణ చేశారు. అనంతరం ఆలయ పురవీధుల మీదుగా వెంకటేశ్వర స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సాయి ఈశ్వర చారి మృతికి నివాళి

జహీరాబాద్, : బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారికి సంగారెడ్డిలోని అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభు గౌడ్, నాయకులు అశోక్ కుమార్, శ్రీధర్, మల్లికార్జున్ పటేల్ పాల్గొన్నారు.

## దేవుని గుట్ట మల్లన్న జాతర: డోలుసప్పులు, బోనాలతో ఘనంగా నిర్వహణ



నారాయణఖేడ్, : కల్హేర్ మండలం మాసాన్ పల్లి శివారులోని దేవుని గుట్ట వద్ద మల్లన్న జాతరను నిర్వాహకులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆదివారం నాడు జరిగే ఈ జాతరలో భాగంగా, రేపు డోలుసప్పులు, బోనాలు, ఎడ్ల బండ్ల ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదు

- అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసిన బేగంపేట సర్కిల్ అధికారులు సిబ్బంది
- భారీ నిర్మాణాన్ని సీజ్ చేసిన అధికారులు
- అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా చర్యలు జరుగుతాయి
- బిల్డర్లు ప్రజలు అక్రమ నిర్మాణాలు మానుకొని సజావుగా సాగాలని వెల్లడి





సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని మరోసారి నిరూపించారు. బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ జిహెచ్ఎంసి అధికారులు. కేవలం రెండు అంతస్తులు పర్మిషన్ తీసుకొని మరో రెండు అంతస్తులు అదనంగా నిర్మించిన ఒక అక్రమ నిర్మాణం పై సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ రాజశ్రీ చైర్మన్ లతో కలిసి సీజ్ చేయడం జరిగింది.బేగంపేట కృష్ణ నగర్ కాలనీ బోయగూడా ఇంటి నెంబర్ 6-4-481-6 వద్ద స్థలంలో నిర్మించిన ఒక అక్రమ నిర్మాణాన్ని గురువారం ఉదయం టౌన్ ప్లానింగ్ జిహెచ్ఎంసి సిబ్బంది, అధికారులు సీజ్ చేశారు. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు ఎలాంటి సెట్ బ్యాక్ పాటించకుండా నిర్మించడం వల్ల ఈ భవనాన్ని సీజ్ చేశారని వెల్లడించారు. ఇక ముందు సర్కిల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలకు చోటు లేకుండా చూస్తామని తగిన ఆధారాలతో వారికి చూపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రాజకీయ నాయకుల, ఉన్నత అధికారుల పేర్లుతో అక్రమ నిర్మాణాలు చేసుకొని అధికారుల పేర్లు విచ్చలవిడిగా ఉపయోగించుకోవడం జరుగుతుందని కానీ బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ భాగంలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే ప్రసక్తే లేదని ఏసీపి ఇంజా శ్రీనివాస్ తెలిపారు.

# మీనాక్షి నటరాజన్‌తో కృష్ణారావు భేటీ

జగిత్యాల, : హైదరాబాద్ లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ కుమారి మీనాక్షి నటరాజన్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కుమారి మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేసినట్లు కృష్ణారావు తెలిపారు. కోరుట్ల ప్రాంతంలో పార్టీ బలోపేతంపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

# యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లి, : మెట్టుపల్లిలో శనివారం, డిసెంబర్ 6, 2025న, సుఖీభవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొక్కెనపల్లి నాగరాజు మాట్లాడుతూ, మహనీయులు అందించిన భారత రాజ్యాంగం మరియు చట్టాల పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ నాయకులు నాంపల్లి గట్టయ్య, గురుకులాల పేరెంట్స్ కమిటీ సెక్రెటరీలు తరి స్వామి, రేండ్ల శంకర్, తొగిటి లక్ష్మీనారాయణ, డబ్బా నారాయణ, రమేష్, చిలివేరి మొండయ్య, మోర్తాడ్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 1 టౌన్ పోలీసులు అలర్ట్

రామగుండం, : బ్లాక్ డే సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. పట్టణ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి నేతృత్వంలో, పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో కలిసి గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, లక్ష్మీ నగర్, రమేష్ నగర్, అడ్డగుంట పల్లి వంటి రద్దీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది, బాంబు, డాగ్ స్క్వాడ్ సభ్యులు పాల్గొన్నారు.

# 421 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

మంథని, : హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్, శనివారం, 6-12-2025 న మానకొండూరు, తిమ్మాపూర్ మండలాల్లోని 421 మంది పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ చేతుల మీదుగా అందించారు.

ఎం జె పి బాలికలు మానకొండూరులో 94, జిల్లా పరిషత్ హై స్కూల్ మానకొండూరులో 39, మోడల్ స్కూల్ తిమ్మాపూర్ లో 100, కేజీబీవీ తిమ్మాపూర్ లో 38, ఎం జె పి బాలికలు తిమ్మాపూర్ లో 40, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ బాలికలు లో 110 పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి లావణ్య, ఎం వనజ, పి సరిత, సిహెచ్ మాధవి, స్పెషల్ ఆఫీసర్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు వీరికే

పినపాక, : ఎన్నికల సహాయ అధికారి సంకీర్త్ శనివారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం కేవలం ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సర్వీస్‌లో ఉన్న అధికారులు, వారి భార్యలు, నేరం రుజువు కాకుండా రిమాండ్‌లో ఉన్న ఖైదీలకు (పిడి చట్టం) మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల రూల్స్ 23 నుండి 32 ప్రకారం పోస్టల్ బ్యాలెట్ అందించబడుతుందని ఆయన వివరించారు.

## బలహీన వర్గాల సాధికారతకు

# అందరూ కలిసి పనిచేయాలి

కొత్తగూడెం, : కొత్తగూడెం కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ సమాజంలోని బలహీన వర్గాల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతికి చెందిన అందరూ, యువత, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, దాసరి సాంబశివరావు, కుసుపాటి శ్రీనివాస్, మంద హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పర్యటించిన

# జాగృతి అధ్యక్షురాలు కవిత

భద్రాచలం, : జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తగూడెంలో శనివారం పర్యటించారు. పోస్టాఫీస్ సెంటర్ లో జాగృతి కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, ఆమె స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును పలకరించారు.

# పెద్దమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే షూటింగ్ ప్రారంభం


అశ్వారావుపేట, : పాల్వంచ మండలం జగనదాపురం పెద్దమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నరసయ్య బయోపిక్ ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ శనివారం ప్రారంభమైంది. మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు చేసి, క్లాప్ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, హీరో పునీత్ శివరాజ్ కుమార్ దంపతులు, నిర్మాత సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేష్ పాల్గొన్నారు.

# మణుగూరు పట్టణంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

ఇల్లందు,: మణుగూరు పట్టణంలో స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ శనివారం తనిఖీలను ముమ్మరం చేసింది. రెవెన్యూ, పోలీస్ క్లూ బృందం, ప్రత్యేక ఎన్నికల స్క్వాడ్ అధికారుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపడుతున్నారు. 24 గంటలు కొనసాగే ఈ తనిఖీల్లో అక్రమ నగదు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించామని అధికారులు తెలిపారు.

# సర్పంచ్ బరిలో ముగ్గురు పదో తరగతి మిత్రులు

జనగామ, : ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్లో సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు పదో తరగతి చదువుకున్న మిత్రులు మూడు ప్రధాన పార్టీల మద్దతుతో బరిలో ఉంటున్నారు. ఒకరు తనే బరిలో ఉండగా.. మరో ఇద్దరు తమ కుటుంబ సభ్యులను బరిలో ఉంచి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వస్తున్నారు. అందులో మామిండ్ల తిరుపతి బాబు తన తల్లి నర్సవ్వను, మేడిశెట్టి బాలయ్య తన సతీమణి పద్మను బరిలో నిలుపుతుండగా, రుద్రోజు వినీల తానే సర్పంచ్ అభ్యర్థిగా ఉంటున్నారు. ఈ ముగ్గురు పదో తరగతి క్లాస్మేట్స్ కావడం విశేషం. ఈ ముగ్గురిలో సర్పంచ్ పదవి ఎవరిని వరించనున్నదో ఈ నెల 17న భవిష్యవాణి తేలనుంది.



ప్రచురణ కర్త : బోనగిరి శ్రీనివాస్ ప్రతులు : 200 ముద్రణ : శ్రీచక్ర ప్రింటర్స్ బెల్లంకి

# బూరుగుపల్లిని ఆదర్శ గ్రామంగా మలుస్తానని సంకల్పం

**- బ్యాట్ గుర్తుకు మద్దతు కోరిన సర్పంచ్ అభ్యర్థి కవిత**

**- సేవాభిలాషతో సర్పంచ్ బరిలో ముద్దం కవితా రవీందర్ గౌడ్ దంపతులు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన మాజీ డైరెక్టర్ ముద్దం కవిత - రవీందర్ గౌడ్ దంపతులు బరిలో నిలిచారు. శనివారం ఎన్నికల అధికారులు వారికి బ్యాట్ గుర్తు కేటాయించారు. ఈ సందర్భంగా ముద్దం కవిత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువత కోసం ఓపెన్ జిమ్, గ్రామ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం,కుక్కల బెడద నుండి రక్షణ,సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌళిక వసతులను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని ఆమె తెలిపారు. మహిళల స్వయం ఉపాధి సంఘాలకు ఆర్థిక సహాయం, వృద్ధులు-దివ్యాంగులకు పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బూరుగుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొంటూ, బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను ముద్దం కవిత విజ్ఞప్తి చేశారు.

## సాయి ఈశ్వర్ మృతి పై కొవ్వొత్తుల ర్యాలీ

**బీసీలకు అన్యాయం చేస్తున్న పార్టీలను తరిమికొట్టాలి**



శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్) సాయి ఈశ్వర్ మృతి ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ రాయిదుర్గంలో బీసీ సంఘం నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బీసీ సంఘం నాయకుడు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు. కిరణ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇటువంటి దుర్ఘటనలు చాలా బాధాకరమని, సమాజంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సాయి ఈశ్వర్ కుటుంబానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) నేడు 2 బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ కాలనీ వెస్ట్ మారేడ్పల్లి, సికింద్రాబాద్ లోని అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రక్త శిబిరం నిర్వహించారు. ఈ యొక్క



కార్యక్రమం ముఖ్యఅతిథిగా భరత్ గౌడ్ బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, కాంతి కిరణ్ కుమార్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు క కొంటం దీపిక కార్పొరేటర్ మోండా మార్కెట్ డివిజన్ తదితరులు పాల్గొన్నారు, చంద్రశేఖర్ విజయానంద్ సతీష్ జితేంద్ర శాలిని శ్రీనివాస్ వీరిలో 35 మంది పాల్గొన్నారు వైఎస్ హరి ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

## బూరుగుపల్లి గ్రామ సర్వతోముఖాభివృద్ధి దిశగా కృషి చేస్తా

**- ఫుట్‌బోల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి**

**- గ్రామ సర్పంచ్ అభ్యర్థి: పెంచాల సౌమ్యామహేష్ దంపతుల విజ్ఞప్తి**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పెంచాల సౌమ్య-మహేష్ దంపతులు బరిలో నిలిచారు. శనివారం ఎన్నికల అధికారులు వారికి ఫుట్‌బోల్ గుర్తును కేటాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పెంచాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో సర్వతోముఖ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం తమ లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన,ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి తనకు అవకాశం కల్పించాలని, గ్రామ ప్రజలు ఆశీస్సులతో ఆదరిస్తూ ఫుట్‌బోల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని పెంచాల సౌమ్య-మహేష్ దంపతులు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ భూమి కబ్జా

**- అధికారుల మౌనం పై ప్రజల ఆగ్రహం**

**- ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు**

**- పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం**



**పటాన్ చెరు (ప్రశ్న న్యూస్)** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ పట్టణంలో కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ భూమి కబ్జాదారులు చేతుల్లోకి వెళ్తోంది. భూమిని కొందరు ఆక్రమించుకుని, ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి నడిబొడ్డున, జాతీయ రహదారి పక్కన ఉన్న ఈ విలువైన భూమి కబ్జాకు గురవుతున్నా, మున్సిపల్ అధికారులు కళ్ళుండి గుడ్డివారా అని ప్రశ్నిస్తున్నారు. సర్వే



నంబర్ 240 తో 242 ప్లాట్ నెంబర్ 122 ,89స్థలాన్ని గ్రామ పంచాయతీకి అప్పగించారు. పట్టణం అభివృద్ధి చెందడంతో, ఈ భూమి గజం లక్షల్లో పలుకుతూ "బంగారు బాతు గుడ్డు"గా మారింది. దీంతో కబ్జాదారుల కన్ను దీనిపై పడింది. దీనిపై వెంటనే మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు లేదంటే కలెక్టర్ దృష్టికి మరియు హైడ్రా సిబ్బందికి తెలియజేస్తామని అన్నారు.

### స్పెషల్ ఆఫీసర్ పాలనలో కబ్జాలు..



జాతీయ రహదారి పక్కన ఉన్న భూమిని కాజేయడానికి, కబ్జాదారులు సర్వేయర్‌తో కుమ్మక్కై తప్పుడు కొలతలతో సర్వే చేసి హద్దులు నిర్ణయించారని ఆరోపణలున్నాయి.

### నోరు మెదపని అధికారులు..

ఇస్నాపూర్, చిట్కుల్, రుద్రారం, లకుడారం లో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారుల ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరుగుతుంటే అటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విమర్శలకు బలం చేకూరుస్తుండగా ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. గతంలో అక్రమంగా తీసుకున్న ఇంటి నంబర్లు చూపిస్తు పక్కదారి పట్టిస్తు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు. అన్యాక్రాంతం అవుతున్నాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని ప్లాన్ చేస్తున్న అక్రమార్కులు ముందుగా ప్రభుత్వ భూమిలో ఇష్టరాజంగా పర్మిషన్ ఇచ్చిన గ్రామపంచాయతీ ఇప్పుడు మున్సిపల్ కావడంతో ఎవరికి ఏమి చెప్పాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు ప్రజలు.

### మున్సిపల్ కమిషనర్ వివరణ..

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో శివరంజని దగ్గర అక్రమంగా కడుతున్నారని మా దృష్టికి వచ్చింది దాన్ని ఇంతకుముందు జిపి



లేఔట్ లో గ్రామ పంచాయతీకి కేటాయించింది అని అన్నారు. దర్యాప్తు చేస్తే స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ పాలనలో పర్మిషన్ ఇచ్చినట్లుగా ఉందని తెలిపారు.

గ్రామపంచాయతీ ఇచ్చిన స్థలాల్లో పర్మిషన్ అనేది కరెక్ట్ కాదని చెప్పి పూర్తిస్థాయిలో వెరిఫికేషన్ చేసి కలెక్టర్ గారికి రిపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఇప్పటివరకైతే రెండు నోటీసులు ఇచ్చాం ఇప్పుడు మాత్రం పని ఆపివేయడం జరుగుతుంది అదేవిధంగా మున్సిపల్ లో దాదాపుగా అక్రమంగా కట్టడాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కొన్నిటిపై డిస్టిక్ ఇన్ఫోసిమెంట్ పంపించడం జరిగింది ఇది కూడా అదే రకంగా అక్రమంగా ఉంటే చర్యలు తీసుకుంటాం.

# కార్యకర్తల సంక్షేమానికే నా మొదటి ప్రాధాన్యత

**- మంత్రి పొంగూరు నారాయణ**

**- కార్యకర్తల అండగా ఉంటు, పురిటి గడ్డ రుణం తీర్చుకుంటా**

**- మా నాన్నకు సాయం చెయ్యడమే తెలుసు : కుమార్తె షరిణి**

**- గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగిన విధి వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ**

**- 303 మంది కార్యకర్తలకు 76 లక్షల 25వేల రూపాయలు చెక్కులు పంపిణీ**



నెల్లూరు (ప్రశ్న న్యూస్) కార్యకర్తలకు అండగా ఉంటూ పురిటి గడ్డ రుణం తీర్చుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఈ సందర్భంగా నెల్లూరులోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సిటీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సంక్షేమనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ కాయకర్తలతో క్యాంపు కార్యాలయం పసుపుమయంగా మారింది..కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏడాదికి 10 కోట్ల సొంత నిధిని కార్యకర్తల సంక్షేమానికి కేటాయించిన ఆయన ఈ విడతలో 303 మందికి ఒక్కొక్కరికి 25వేల వంతున కుమార్తె షరణీతో కలిసి 76,25 లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తలకు అందజేశారు. ఇప్పటివరకు మూడు కోట్ల అరవై లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. తనను గెలిపించిన ప్రజలకు తనను భుజాలపై మోసే కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న కార్యకర్తలందరూ మంత్రి పొంగూరు నారాయణతో పాటు షరణి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను గుర్తుపెట్టుకుని వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక మంత్రి పొంగూరు నారాయణ అంటూ వారు కొనియాడారు. కుటుంబ సభ్యుల సహకారంతో కార్యకర్తలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి కుమార్తె షరిణి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సాయం చేయడం మాత్రమే తన తండ్రికి తెలుసని పేదరికంలో పుట్టాడు కాబట్టే నిరుపేదల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తన తండ్రి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్నారని వెల్లడించారు. 2024 ఎన్నికల ప్రచారంలో తన తండ్రిని చాలా మంది చాలా మాటలన్నారనీ ఆమె గుర్తు చేశారు. మా నాన్న మాటల మనిషి కాదని చేతల మనిషని ఇప్పుడు అందరికీ అర్థం అవుతుందన్నారు. నెల్లూరు నగరాన్ని మెట్రోపాలిటిన్ సిటీ చేసే దిశగా ముందుకు సాగుతున్నారనీ వివరించారు. ఎన్నికల ఫలితాలు రాకముందే కార్యకర్తలకోసం ఏడాదికి పదికోట్లు కేటాయించాలని తమ కుటుంబం నిర్ణయించిందన్నారు. ఆ నిధి నుంచి కార్యకర్తలకు విడతవారిగా సహాయం చేస్తున్నామనీ అన్నారు.దేశంలో ఏ నేతా చేయని విధంగా కార్యకర్తలకు తన తండ్రి ఆర్థికసహాయం చేస్తున్నారని అన్నారు. తోపుడు బండ్లు ,సహాయనిధి చెక్కులు తీసుకొన్న వారి కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు. 63 మందికి తన చేతులు మీదగా తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి, 7 ట్రై సైకిల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్నతనంలో తన తండ్రి ఎన్నో ఇబ్బందులు పడ్డారని,కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చారనీ అన్నారు. పుట్టిన గడ్డ ఋణం తీర్చుకోవాలని నాయకుడయ్యారని శరణి తెలిపారు. అందరి మన్ననలు పొందుతూ ప్రజానాయకుడిగా ముందుకు సాగుతున్నారనీ ఆమె మీడియాకు తెలిపారు. నాన్న బాటలో నడుస్తూ మీకందరికీ అండగా ఉంటానని శరణి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, రాష్ట్ర వెర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిరా శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ , మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్ కు సంబంధించిన కార్పొరేటర్లు ప్రెసిడెంట్లు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని వైన్ షాపు ల షెడ్లు


**టౌన్ ప్లానింగ్ సిబ్బంది**

**కనుసన్నల్లోనే నిర్మాణాలు**

**ఫిర్యాదు చేసిన చర్యలు**

**తీసుకోరా అని స్థానికుల ఆగ్రహం**

మాదాపూర్ (ప్రశ్న న్యూస్)శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా రెండు వైన్‌షాపుల నిర్మాణం స్పీడ్ గా సాగుతుంది. రోడ్డు ఇరువైపులా ఆనుకుని ఇరువైపులా రెండు షెడ్ల రూపంలో వేస్తున్న ఈ నిర్మాణాలు రెండుపూర్తిగా అక్రమ షెడ్లని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసుల వివరాల ప్రకారం చట్టపరంగా నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితుల్లో ఒక నోటీసుకు కనీసం 15 రోజుల గడువు ఇవ్వడం వల్ల ఈ రెండు షెడ్లు పూర్తయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కొండాపూర్-శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలోని చైన్‌మేన్ కనుసన్నల్లోనే ఈ నిర్మాణాలు సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అక్రమ షెడ్ల నిర్మాణదారులతో చేతులు కలిపి అధికారుల పేరు చెప్పి భారీగా వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు సైతం ఫిర్యాదు చేశామని ఇప్పటికీ రాకపోవడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమా అంటూ స్థానికులు మండిపడుతున్నారు."ప్రభుత్వ నిబంధనల




ప్రకారం స్కూలుకు దగ్గర్లో పెట్టకూడదని నిబంధనలు ఉన్నాయి. రోడ్డు కు ఇరువైపుల వైన్‌షాపులు ఎలా నిర్మాణం కొనసాగుతున్నాయి.?టౌన్ ప్లానింగ్ విభాగం కింది స్థాయి సిబ్బంది వీటికి బహిరంగంగా సపోర్ట్ ఇస్తున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోనల్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని ఈ అక్రమ నిర్మాణాలను నిలిపివేయడంతో పాటు సంబంధిత టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, శుక్రవారం 'బీద లిక్కర్ స్టోర్' పేరిట ఒక షెడ్డు కేవలం 10 బాటిల్లు పెట్టి ఓపెన్ చేసినట్లు స్థానికులు తెలిపారు. మరో వైపు పూర్తిగా షెడ్ పూర్తి కాకముందే 'స్ప్రైట్ వైన్ మార్ట్' పేరుతో రెండో షాప్ కూడా పని ప్రారంభించడం ప్రజలను మరింత మండిపడేలా చేసింది. అధికారుల నిర్లక్ష్యం సిబ్బంది ధన దాహానికి రెండు షెడ్లు అక్రమంగా నిర్మాణం జరుగుతున్నాయి. ఈ రెండు వైన్ షాపుల్లో ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ, శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "శేర్లింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ఉన్నారా.? లేరా.?" అన్న ప్రశ్న కాలనీలో వినిపిస్తోంది. ఇప్పటికే రాజరాజేశ్వరి కాలనీ అసోసియేషన్ ఫిర్యాదు చేసి, పలు పత్రికల్లో వార్తలు వచ్చిన వైన్ షాప్ యజమానులు తమ రాజకీయాఆర్థిక పలుకుబడితో శేర్లింగంపల్లి జీహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ శాఖను శాసిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాలనీలో పెరుగుతున్న అక్రమాలు ప్రజా రవాణా, రోడ్డు భద్రత, చట్టసంరక్షణ సమస్యలకు దారితీస్తాయని స్థానికులు హెచ్చరిస్తూ "ఇప్పుడు అయిన శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ జోక్యం చేసుకుని ప్రజల ఆందోళనకు ముగింపు పలకాలి" అని డిమాండ్ చేస్తున్నారు.



## ఎన్నికల భద్రత పై దృష్టి - చెక్ పోస్టును పరిశీలించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



బోయినిపల్లి.(ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతి ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను బలోపేతం చేస్తూ సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి శనివారం బోయినిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగపూర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలపై పోలీసు సిబ్బంది చేపట్టిన విధానాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. డీఎస్పీ వాహనాల రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువుల రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టే ఉద్దేశంతో ఎవరైనా ఈ తరహా వస్తువులు తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పౌరులను కోరారు.ఎన్నికల సమయంలో శాంతి- భద్రతలు భంగం కలిగించే ప్రయత్నాలు చేసిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు.

### ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు

## హక్కుల కోసం పోరాటమే దారి

- చారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం,రూ. కోటి అందజేయాలి
- తెలంగాణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్
- సాయి ఈశ్వర చారికి నివాళులు - కుటుంబానికి ప్రగాఢ సంతాపం



వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ, తమ సంఘం తరఫున అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, క్షణికావేశంలో బీసీ యువత ఎలాంటి ఆత్మహత్యా ప్రయత్నాలకు దిగరాదని స్పష్టం చేశారు. సమస్యల నుంచి బయటపడటానికి, హక్కులు సాధించడానికి పోరాటమే సరైన మార్గమని పిలుపునిచ్చారు.సాయి ఈశ్వర చారి మరణంపై విచారం వ్యక్తం చేసిన ఆయన, కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, చారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించాలని మహేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనం చేయొద్దు.



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ పరిధిలోని చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బీజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పిలుపు మేరకు శనివారం నాడు బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన బంద్ తో పాటు కార్పొరేషన్ కార్యాలయం ముందు ఉదయం 9-30 నిమిషాలకు శాంతియుత నిరసన కార్యక్రమం విజయవంతమైనట్లు బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ బీజేపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీలకు సంబంధించిన స్థానిక నాయకులు, ప్రజలు భారీగా పాల్గోని తమ నిరసనను తెలిపి బడంగ్ పేట్ ప్రాంతాన్ని రక్షించాలని మినాధాలు చేసారని తెలిపారు.

### బడంగ్ పేట్ కార్పోరేషన్ ను ఎల్.బి.నగర్ జోన్ లో విలీనం చేయాలి

**- శ్రీరాంశర్మ**

బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనం చేస్తు విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులకు నిరసనగా బీజేపి ఆద్వర్యంలో చేపట్టిన బడంగ్ పేట్ బంద్ లో పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు స్వచ్చందంగా పాల్గోని శాంతి యుతంగా తలపెట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైనట్లు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుచు బడంగ్ పేట కార్పోరేషన్ ను అత్యంత సమీపంలోని ఎల్.బి నగర్ జోన్ లో కలపాల్సింది పోయి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న చార్మినార్ లో కలపడం వెనుక ఉన్న ప్రభుత్వ దుష్ట ఆలోచనను ప్రజలు గమనించాలని, దీనిని ప్రతి ఒక్క పౌరుడు భాధ్యతగా భావించి అడ్డుకోవాలని, లేనియడల భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తు, మన బలాన్ని నిరూపించి బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని అడ్డుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.

# "బీ:3"పై కంటోన్మెంట్ నాజర్, స్టార్టైన వార్

- అక్రమ నిర్మాణాల పై కంటోన్మెంట్ ఉక్కు పాదం.
- అరవింద్ తో అయోమయం.?
- సుజాత గుప్తా కన్న 2 ఆకులు ఎక్కువే అరవింద్ కుమార్
- సిఫార్సులు,పైరవీలు డోంట్ కేర్ తొలగింపులు,కేసులే.
- గ్రౌండ్లో సిఇవో,సిగమెత్తున్న అధికారులు,నెల కూలుతున్న నిర్మాణాలు.





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)సికింద్రాబాద్ కంటోన్మెంట్ రక్షణ శాఖ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై కంటోన్మెంట్ అధికారులు ఉక్కు పాదం మోపారు.దేశంలో ఉన్న రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న పలు కంటోన్మెంట్ లల్లో అతి ముఖ్యమైనది సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇక్కడ అన్ని సమస్యలే.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారి అరవింద్ కుమార్ ద్వివేజ్ గత కొన్ని రోజులుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు స్వయంగా ఆయననే సందర్శించి వాస్తవాలు తెలుసుకుని పలు నోటిసులు జారీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో బాంటియా గార్డెన్ బంగ్లా నెంబర్ 207 కి కోర్టులో చుక్కెదురైంది.విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ లీగల్ సెల్ యుద్ధప్రాతిపదికన బోర్డు సిఇవో కి సమాచారం అందించారు.ఆయన వెను వెంటనే ఆలస్యం చెయ్యకుండా బాటింయా గార్డెన్స్ స్నీలో అక్రమ వ్యాపార సముదాయాలు కొనసాగుతున్న భవనం పై కొరడా జులుపించారు.గత కొంతకాలంగా ఈ భవనంలో సెల్ ఫోన్ విడిభాగాల గల సంబంధించి గోదాం నిర్వహిస్తున్న తరుణంలో ఇప్పటికే కంటోన్మెంట్ అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ.హైకోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు కంటోన్మెంట్ అధికారులు స్పష్టం చేశారు.రక్షణశాఖ స్థలాలలో అక్రమంగా భవనాలు నిర్మించినా, వ్యాపారాలు కొనసాగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కూల్చివేతల నేపథ్యంలో కంటోన్మెంట్ సిబ్బంది అందరూ ఉన్న సామాగ్రిని బయటకు తరలించారు. కూల్చివేతలలో కంటోన్మెంట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉమాశంకర్, ఫణి కుమార్, జిష్ణు, దినేష్, రాజేశ్వరరావు, హెల్త్ విభాగం సూపర్డెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉన్నతాధికారులు ఇక ముందు పెద్ద పెద్ద బంగాళాలో చెపడుతున్న అక్రమ వ్యాపార సముదాయాలకు చెక్ పెట్టాడానికి కంటోన్మెంట్ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.?

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్





శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణం నందు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి పట్టణ టిడిపి కార్యాలయము నందు, బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి 69 వ వర్ధంతిని ఘనంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న శ్రీ డాక్టర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళు లర్పిస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని వారు అన్ని విధాల చట్టసభల్లో ఉద్యోగాలు రాజకీయంగా రిజర్వేషన్ కల్పించి వారి అభ్యుదయానికి పాటుపడిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ ని ఈరోజు బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే అని కొని ఆడారు. మరి గత ఐదు సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని రాజారెడ్డి రాజ్యం నడిచిందని బడుగు బలహీన వర్గాలను అన్ని విధాలుగా అణచివేయడం జరిగిందన్నారు.ఒక దళిత డాక్టర్ మాస్క్ అడిగిన కారణానికి వారి పైన అనేక కేసులు పెట్టి నటి రోడ్డు పైకి లాగి పిచ్చివాడు అని చెప్పి వారి మరణానికి కారణమైన ప్రభుత్వమని అలాగే ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను వారికి అందిస్తున్నారని ఇది ప్రజలందరూ గమనించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కూలి సన్నీ ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ , వెంకటసుబ్బయ్య, 19 వార్డు టిడిపి అధ్యక్షులు మధు,పాండు,కేవీ ప్రతాప్, కోబాక లక్ష్మణ్, అద్దంకి హేమంత్ కుమార్, చౌదరి,వరుణ్,చంద్ర, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం అస్మత్, కార్తీక్ శశాంక్, మధు, కరీం,ఎమ్మెస్ రెడ్డి, పాల్గొన్నారు.

### నీలోజిపల్లి సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్‌కే

# 'ఉంగరం' గుర్తు కేటాయింపు

- గ్రామ అభివృద్ధికి విస్తృత హామీలు
- నీలోజిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను
- ఒకసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండా అభివృద్ధి చేసి చూపిస్తా
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి : అనుముల భాస్కర్ స్పష్టమైన హామీ





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో పోటీ చేస్తున్న అనుముల భాస్కర్‌కు శనివారం ఎన్నికల అధికారులు 'ఉంగరం' గుర్తును కేటాయించారు.
ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్‌గా విజయం సాధిస్తే నీలోజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి దిశగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని హామీ ఇచ్చారు.
- మూడునెలల్లో పార్కు భూమి సమస్యకు పరిష్కారం
- కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని మూడు నెలల్లో చట్టపరంగా విడిపించి గ్రామపంచాయతీ కార్యాలయానికి అప్పగిస్తానని తెలిపారు.

**- దేవాలయాల పనుల పూర్తి**

అసంపూర్తిగా ఉన్న దేవాలయాల పనులను పూర్తిచేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని భాస్కర్ పేర్కొన్నారు.
-రోడ్లు – బస్టాండ్ – ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి
-నీలోజిపల్లి మెయిన్ రోడ్డుపై బస్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తాను.
- కమ్యూనిటీ భవనం వద్ద కిచెన్ షెడ్‌ను పూర్తి చేస్తాను.
- గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లను మరమ్మతు చేసి, గ్రామపంచాయతీ నుండి మెయిన్ రోడ్డుకు వెళ్లే మార్గాన్ని తీయిస్తాను.
- మెయిన్ రోడ్డుపై 10 షెడ్‌లు నిర్మించి గ్రామానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటాను.

**-యువత కోసం ప్రత్యేక పథకాలు**

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన, యువకుల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు.
-పట్టాలూ ప్యాకేజీలూ పెన్షన్లపై హామీలు
- గెజిట్‌లో పేరు ఉన్నప్పటికీ పట్టాలు రాని వారికి పట్టాలు ఇప్పిస్తాను.
- 18 ఏళ్లు పూర్తయినా ప్యాకేజీ రాని యువతకు ప్యాకేజీ వచ్చేలా కృషి చేస్తాను.
- అర్హులందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**- సమాజ భవనాల నిర్మాణం**

- అంబేద్కర్ సంఘ భవనం, వృద్ధుల భవన నిర్మాణానికి కృషి చేస్తానని ప్రకటించారు.
- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్

### 10వ వార్డు సభ్యురాలిగా

## పులింటి మమత పెద్దులు నామినేషన్ దాఖలు

- వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా - ఆశీర్వదించండి
-10 వ వార్డు అభ్యర్థి : పులింటి మమతా పెద్దులు



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా,భీంగల్ మండలం, పురాణిపేట గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శు క్రవారం 10వ వార్డు సభ్యురాలిగా పులింటి మమత-పెద్దులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా అభ్యర్థి మమత మాట్లాడుతూ,వార్డులో ఉన్న లోఓల్టేజి సమస్యను పరిష్కరించటం, సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేయడం, అలాగే మంచినీటి సరఫరా మెరుగుపరిచేందుకు అదనపు వాటర్ ట్యాంకును నిర్మించడం,వార్డు మౌళిక సౌకర్యాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని తెలిపారు.అలాగే, ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానని,వార్డు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి, భారీ మెజారిటీతో గెలిపించి ఆదరణ చూపించి,అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామ్యులు కావాలని ఓటర్లకు ఆమె ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# 'మోగ్లీ' ఆకట్టుకుంటుంది

'నేటి యువతను దృష్టిలో పెట్టుకుని వారి భావోద్వేగాలను అర్థం చేసుకుంటూ తీసిన సినిమా 'మోగ్లీ'. కుటుంబ సంబంధాలు, మానవీయ అనుబంధాలకు పెద్దపీట వేశారు. క్లాస్, మాస్ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా ఇది. ఈ సినిమా అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం నాకుంది. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా కూడా ఉంటుంది. నా సినిమాను ఆదరించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలను కోరుతున్నా. సమాజంలో అందరూ బాగుండాలనే ఇతివృత్తంతో ఈ సినిమా ఆద్యంతం సాగుతుంది' అని యువ నటుడు రోషన్ అన్నారు. విజయవాడ బెంజిసర్కిల్ వరుణ్ బజాజ్ స్ట్రీట్‌లోని ఐరా హోటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటుగా దర్శకుడు సందీప్‌రాజ్, కథానాయిక సాక్షి సాగర్ మదోల్కర్ చిత్ర విశేషాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ ప్రతినిధులు పాల్గొన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకు రోషన్ కథానాయకుడు కాగా, సందీప్ రాజ్ దర్శకుడు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సినిమాకు సాక్షి సాగర్ మదోల్కర్ కథానాయిక. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నారు.



# 'శంబాల' నైజాం హక్కులు

## సొంతం చేసుకున్న మైత్రీ మూవీ మేకర్స్..



వర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ లేటెస్ట్ సినిమా 'శంబాల'. ఈ సినిమాకు 'ఏ మిస్టికల్ వరల్డ్' అనేది ట్యాగ్ లైన్. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి కలిసి షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించారు. డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో శంబాలా జర్నీలో ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి భాగమైంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ఈ చిత్రానికి సంబంధించిన నైజాం హక్కులను భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకుంది. 'శంబాల' యూనిట్‌లో మైత్రీ వారు కూడా జాయిన్ కావడంతో సినిమాపై మరింత హైప్ పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం శంబాలా ప్రమోషనల్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ డిఫరెంట్ టైప్ ప్రమోషన్స్ చేపడుతూ ఆడియన్స్‌కి ఈ సినిమాను మరింత చేరువ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో ఆది సాయికుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా.. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తోంది. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో ఈ మూవీ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

# 'నారి నారి నడుమ మురారి'

## రిలీజ్ డేట్ ఫిక్స్..



చార్మింగ్ స్టార్ శర్వానంద్ ఫీల్-గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ ఎక్సైటింగ్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి 2026లో ప్రపంచవ్యాప్తంగా సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. ఇది తెలుగు సినిమా రిలీజెస్‌కి బిగ్గెస్ట్ సీజన్. ఈ సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ కావడంతో సంక్రాంతి విడుదలకు పర్ఫెక్ట్. శర్వా ఈ పండుగ సమయంలో స్ట్రాంగ్ ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉన్నాడు, శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా వంటి చిత్రాలు సంక్రాంతి విడుదలై పెద్ద బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఇదే జోరులో ఈ పండుగ సెలవులు చిత్రానికి గణనీయమైన ఉత్సాహాన్ని ఇస్తాయని టీం నమ్మకంగా ఉంది.

# అఖండ 2 కొత్త రిలీజ్ డేట్ ఇదే?



నందమూరి బాలయ్య తాజాగా నటించిన సినిమా అఖండ 2. ఈ సినిమాను బోయపాటి శ్రీను చాలా గ్రాండ్ గా తెరకెక్కించారు. అఖండ సినిమాకు సీక్వెల్ గా అఖండ 2 వస్తోంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు భారీగానే పెరిగిపోయాయి. ఇక నందమూరి బాలయ్య హీరోగా చేసిన అఖండ 2 సినిమాను ఇవాళ రిలీజ్ చేయాలని అనుకున్నారు. గురువారం రోజున ప్రీమియర్స్ ప్లాన్ చేశారు. ఇలాంటి తరుణంలో అఖండ 2 టీంకు ఊహించని షాక్ తగిలింది. ఎరోస్ కు 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాల్సిన పాత బకాయిల కారణంగా అఖండ 2 సినిమా రిలీజ్ కు బ్రేక్ పడింది. అయితే, నిన్నటి నుంచి దీనిపై చర్చ జరుగుతోంది. దాదాపు రూ.40 కోట్ల బకాయిలు సెటిల్ అయినట్లు టాక్ నడుస్తోంది.

దీంతో సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారట. అయితే, ఈ అఖండ 2 సినిమాను ఈ నెల 12వ తేదీన లేకపోతే, డిసెంబర్ 25న రిలీజ్ చేయనున్నారట. ఈ మేరకు పోస్టులు వైరల్ అవుతున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.

# ఆ హీరోతో టాలీవుడ్ హీరోయిన్ ఎఫైర్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ రోజుల్లోనే పాపులర్ హీరోయిన్ గా మారిపోయింది. పెద్ద పెద్ద హీరోల సరసన సినిమాలు చేస్తోంది ఈ అందాల తార మీనాక్షి చౌదరి. 2021 సంవత్సరంలో ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమా పెద్దగా సక్సెస్ కాకపోయినా ఖిలాడీ, హిట్ ది సెకండ్ కేస్ లాంటి సినిమాలతో బంపర్ హిట్ అందుకుంది. ఇక ఆ తర్వాత గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి సినిమాలతో ఇండస్ట్రీని దున్నేశారు మీనాక్షి చౌదరి. అయితే అలాంటి మీనాక్షి చౌదరి, హీరో అనుమోలు సుశాంత్ తో ప్రేమలో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. వీళ్ళిద్దరూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు కూడా వస్తున్నాయి. అయితే దీనిపై తాజాగా మీనాక్షి టీం క్లారిటీ ఇచ్చింది. ఈ ఇద్దరు రిలేషన్ లో ఉన్నట్లు చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి.. కానీ ఇందులో వాస్తవం లేదని మీనాక్షి చౌదరి టీం స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మకండి అంటూ పేర్కొంది. ఏదైనా సమాచారం ఉంటే అధికారికంగా తామే ప్రకటిస్తామని వివరణ ఇచ్చింది టీం.


# ఐదుగురికి కమిట్మెంట్ అడిగారు



సినీ రంగంలో మహిళలకు లైంగిక వేధింపులు ఎదురవడం గురించి దశాబ్దాలుగా ఎన్నో అనుభవాలు వింటూనే ఉన్నాం. ఐతే ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఈ విషయంలో మహిళలు బాగా ఓపెన్ అవుతున్నారు. సోషల్ మీడియా ఊపందుకోవడం.. 'మీ టూ' ఉద్యమం ధైర్యాన్నివ్వడంతో తమకు ఎదురైన చేదు అనుభవాల గురించి బయటపెడుతున్నారు. ఐతే పేరున్న హీరోయిన్లు ఇలాంటి వాటి గురించి చెబితే.. మీడియాలో హెడ్ లైన్స్‌గా మారిపోతాయి. కానీ అంతగా ఫేమస్ కాని మహిళా ఆర్టిస్టులకు ఎదురయ్యే వేధింపుల గురించి పెద్దగా చర్చ జరగదు. తెలుగులో ఎన్నో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్ రోల్స్ చేసిన మిర్చి మాధవి.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తనకు ఎదురైన లైంగిక వేధింపుల అనుభవం గురించి వెల్లడించింది. ఒక సినిమా టీం తనను సంప్రదించి.. ఐదుగురికి ఒకేసారి కమిట్మెంట్ ఇవ్వాలని అడిగినట్లు ఆమె చెప్పింది. '100 పర్సంట్ లవ్' సహా పలు చిత్రాల్లో నటించిన మిర్చి మాధవికి చాలా ఏళ్ల ముందు ఒక సినిమాలో అవకాశం వచ్చిందట.

ఆ సినిమా నుంచి ఒక వ్యక్తి ఫోన్ చేసి.. '100 పర్సంట్ లవ్'లో తన నటన చూసి సినిమాలో ఛాన్స్ ఇస్తున్నట్లు చెప్పారట. ఐతే ఈ ఛాన్స్ ఇవ్వాలంటే కమిట్మెంట్ ఇవ్వాలని.. తాము ఐదుగురు ఉంటామని ఓపెన్‌గా చెప్పాడట ఆ వ్యక్తి. ఐతే ఇలాంటి వ్యక్తులతో గొడవ పడి లాభం లేదని.. తాను వాళ్లకు సింపుల్‌గా నో చెప్పి ఊరుకున్నట్లు మిర్చి మాధవి వెల్లడించింది. ఇలాంటి కమిట్మెంట్ ఇవ్వడం ద్వారా డబ్బులు సంపాదించాలి అంటే.. సినిమాలు వదిలేసి అదే పని చేసుకుంటూ ఉండేదాన్నని.. నటన మీద ఇష్టంతో సినిమాల్లో కొనసాగుతున్నానని ఆ వ్యక్తికి చెప్పి తన పని తాను చేసుకున్నట్లు మిర్చి మాధవి వెల్లడించింది. తర్వాత ఎప్పుడూ తనకు అలాంటి అనుభవాలు ఎదురు కాలేదని ఆమె తెలిపింది

# సైకో హంతకుడిగా నటించిన స్టార్ హీరో



మలయాళం మెగాస్టార్ గా అభిమానులు పిలుచుకునే మమ్ముట్టి కొత్త సినిమా కలం కవల్ ఇవాళ ప్రేక్షకుల ముందుకొచ్చింది. అఖండ 2 వాయిదా పడటంతో చాలా చోట్ల అవసరమైన దానికన్నా ఎక్కువ షోలు మల్టీప్లెక్సుల్లో దీనికి కేటాయిస్తున్నారు. రివ్యూలు, పబ్లిక్ టాక్ చూసిన ఆడియన్స్ ఇదేదో బాగుందంటూ వెళ్తున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. అంతగా ఏముందంటే మమ్ముట్టి పూర్తిగా ఒక నెగటివ్ పాత్ర చేయడం హైలైట్ గా చెప్పొచ్చు. పైకి సౌమ్యుడిగా కనిపించే స్త్రీలోలుడు సైకో పాత్ కిల్లర్ గా హత్యలు చేయడం, దాన్ని కనిపెట్టే క్రమంలో ఒక పోలీస్ ఆఫీసర్ కనుక్కున్న విస్తుపోయే నిజాలు ఇందులో ప్రధాన కథాంశం.గతంలో స్వలింగ సంపర్కుడిగా ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేసిన మమ్ముట్టి ఈసారి ఏకంగా సైకో కిల్లర్ గా నటించడం షాకే, నాలుగు వందలకు పైగా సినిమాలు చేసిన అనుభవంతో కొత్త జానర్ల కోసం ప్రయత్నిస్తున్న ఈ విలక్షణ నటుడు వయసును సైతం లెక్క చేయకుండా ఎనర్జిటిక్ గా కలం కవల్ లో నటించడం విశేషం. ఒకప్పుడు దేశంలో సంచలనం సృష్టించిన సైనేడ్ మోహన్ ని కొంచెం స్ఫూర్తిగా తీసుకున్న దర్శకుడు జితిన్ కె జోస్ స్క్రీన్ ప్లే నడిపించిన విధానం ఆకట్టుకుంటుంది. సెకండాఫ్ లో కొంచెం ల్యాగ్ ఉన్నప్పటికీ క్లైమాక్స్ అయ్యేలోగా ప్రేక్షకులను సంతృప్తి పర్చడంలో టీమ్ సక్సెస్ అయ్యింది. ఇది తెలుగులో డబ్ అవుతుందో లేదో చెప్పలేం కానీ ఓటిటిలో వచ్చాక మాత్రం మనోళ్లు ఎగబడి చూడటం ఖాయం. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే జైలర్ విలన్ వినాయకన్ ఇందులో పాజిటివ్ గా పోలీస్ వేషంలో కనిపించడం. మమ్ముట్టితో కాంబినేషన్ సీన్లు బాగా పండాయి. ఇంటెన్స్ గా డిజైన్ చేసిన విధానం ప్రశంసలు అందుకుంటుంది. అలాని కథనం పరుగులు పెడుతుందని కాదు. మలయాళం సినిమాలు రెగ్యులర్ గా చూసేవాళ్లకు ఇది కొత్తగానే ఉంటుంది కానీ లేదంటే కొంచెం ల్యాగ్ ఫీలవ్వడం ఖాయం. ఇలాంటివి మన హీరోలు చేస్తే జనాలు అంత సులభంగా అంగీకరించరు కాబట్టి అనువాదంతో సరిపెట్టుకోవాల్సిందే.

# మోసపోయిన నటి అంజలి

ఈ మధ్యకాలంలో చాలా మంది ఆన్లైన్ లో అన్ని వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. చిన్నపిల్లల వస్తువుల నుంచి ఇంట్లో పెద్దవాళ్లు వాడే వస్తువుల వరకు అన్నిటిని ఆన్లైన్ లో కొనుగోలు చేస్తున్నారు. ఆన్లైన్ లో మంచి ఆఫర్లు రావడంతో ఎలక్ట్రిక్ వస్తువులు కూడా కొనేస్తున్నారు. అయితే, ఇలా ఆన్లైన్ ఆర్డర్ చేసే క్రమంలో కొత్త స్కాంలు జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాజాగా బుల్లితెర నటి అంజలికి ఇలాంటి పరిణామం ఎదురైంది. ఆమె బుక్ చేసిన ఐటెం కాకుండా మరో వస్తువును పంపించారట. దాదాపు రూ.2000 విలువైన వస్తువును బుక్ చేసుకుంటే, 200 రూపాయల చీర వచ్చినట్లు నటి అంజలి ఎమోషనల్ వీడియో పంచుకున్నారు. అమెజాన్ పేరుతో డెలివరీ బాయ్ ఈ వస్తువుని ఇచ్చి వెళ్ళాడట. రెగ్యులర్ గా వస్తువులు బుక్ చేసుకునే వాళ్లను టార్గెట్ చేసి, కొత్త తరహా స్కామ్ లకు పాల్పడుతున్నారట. చీప్ వస్తువులను పెట్టి ఎక్కువ ధర ఉన్నట్లుగా డెలివరీ చేసి మోసాలకు పాల్పడుతున్నారట. అయితే ఈ మోసాలు ఎక్కువగా క్యాష్ ఆన్ డెలివరీ చేసేవారికి ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. వాళ్లను టార్గెట్ చేసి ఈ కొత్త తరహా స్కాంలకు పాల్పడుతున్నట్లు సమాచారం. అయితే ఇలాంటి స్కామ్స్ పట్ల ప్రజలు కాస్త జాగ్రత్తగా ఉండాలని బుల్లితెర నటి అంజలి పేర్కొన్నారు.



# విలోచవరం గ్రామ సర్పంచ్ బరిలో కొండ ప్రేమలత రవీందర్.

**కొండ ప్రేమలత రవీందర్ ను ఆదరించి**

**కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి.**

**ప్రజల మన్ననలను చూరగొంటున్న కొండ ప్రేమలత రవీందర్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని విలోచవరం గ్రామ సర్పంచిగా టిఆర్ఎస్ పార్టీ పుట్ట మధు బలపరిచిన అభ్యర్థిగా మీ కొండ ప్రేమలత రవీందర్ స్నేహశీలి మృదు స్వభావి కార్యదీక్ష పరురాలు ఆత్మబంధువు ఉన్నత విద్యావంతురాలు మీ అందరి ఆదరాభిమానాలతో మీ బిడ్డగా మీ కోడలుగా మీ చెల్లిగా మీ తోబుట్టువుగా మీ ముందుకు నేను ఓటు అడగడానికి వస్తున్నాను. మాజీ సర్పంచి బండ రవి సహకారంతో దయచేసి నన్ను ఆదరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను ఈ గ్రామంలో ఎవరికీ ఏ చిన్న ఆపద వచ్చినా నేను దగ్గరుండి నా వంతు కృషిగా పని చేస్తానని మన గ్రామానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఈ గ్రామాన్ని పుట్ట మధు సహాయ సహకారాలతో ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన నన్ను ఆశీర్వదించి నన్ను బలపరిచినందుకు పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అంతేకాకుండా ఈ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ గ్రామ ప్రజలను మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను.

# పలు గ్రామాలలో పోలీసుల ఎన్నికల కోడ్ పై అవగాహన సదస్సులు..

**సమస్యాత్మక గ్రామాలపై డీసీపీ నిఘా పెట్టారు.**



మంథని( ప్రశ్న న్యూస్)మంథని మండలంలోని గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఎన్నికల కోడ్ పై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. మంథని మండలంలోని చిన్న ఓదాల,గోపాల్ పూర్,రచ్చపల్లి, గ్రామాలలోని కీలకమైన పోలింగ్ కేంద్రాలను పోలీస్ అధికారులు సందర్శించి పరిశీలించారు.ప్రజలతో మమేకమై పలు అంశాలపై మాట్లాడి మండల కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలను వివరించారు.గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి ఆల్లర్లు,గొడవలు, జరగకుండా చూడాలని అధికారులు సూచించారు.ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, అనుసరించకూడని నియమ నిబంధనలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏసీపి రమేష్,మంథని సీఐ బి.రాజు,ఎస్సైలు రమేష్, సాగర్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచిగా చెన్నవేన లత సదానందం .

**దుద్దిల్ల శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థి లత. సదానందం**

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిన్నవేనా లతా సదానందం స్నేహశీలి మృదుసభవి గ్రామ ప్రజల మన్ననలను చూరగొన్న ఆపద్బాంధవుడు గ్రామ ప్రజల ఆదరాభిమానాలతోని ఐటీ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు అండతో శీనుబాబు ప్రేమ అనురాగాలతో సహాయ సహకారాలతో మీ గ్రామములో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా మీ బిడ్డగా మీ ముందుండి నా వంతు సహకారం అందిస్తానని ఉంగరం గుర్తుతో మీ ముందుకు వస్తున్న లతా సదానందమును ఇంతకుముందు సర్పంచిగా చేసిన అనుభవము అభివృద్ధిని చూసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని మీ ప్రేమ అనురాగాలను మీ ఆదరాభిమానాలను ఎన్నడూ మర్చిపోలేని మీ తమ్ముని గా మీ అన్నగా మీ కొడుకుగా మీ చెల్లెలా లత మీ బిడ్డగా మీ ముందుకు వస్తుంది సహాయ సహకారాలతో గెలిపించి ఆశీర్వదిస్తారని మీ అందరినీ మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను

## గోపు సంతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

**- చిల్లపల్లె గ్రామ ప్రజల కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి.**

**- ఎవరిని అడిగినా గోపు సంతుకే మా ఓటు అంటున్న చిల్లపల్లె ప్రజలు.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోనీ చిల్లపల్లె గ్రామంలో ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న గోప్ సంతు నిజాయితీపరుడు సౌమ్యుడు అందరిలో కలుపుగోలుగా ఉండే మనిషి . సంతు గ్రామాభివృద్ధి కోసం నా వంతు సహకారం ఎంతైనా చేస్తానని ఈ గ్రామాన్ని శ్రీధర్ బాబు సహాయసకారాలతో ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అభిమానంతో మూడు పువ్వుల ఆరుకాయలుగా తీర్చి దిద్దుతానని గ్రామ ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను నా గెలుపులో భాగస్వామి అయిన ప్రతి ఒక్క ఓటరుకు నేను రుణపడి ఉంటాను అని నా గెలుపు కోసం కష్టపడే ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఈ గ్రామంలోని ప్రజలందరికీ నేను ఏ చిన్న సమస్య వచ్చినా ముందుండి పనిచేస్తానని గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాను. చిల్లపల్లె గ్రామ ప్రజలు గోప్ సంతు కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన

**కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మధుసూదన్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నాడు భారతరత్న ప్రపంచ మేధావి సామాజిక ఉద్యమకారులు విప్లవ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాజుబోయిన అశోక్ మాట్లాడుతూ విద్యావేత్త సామాజిక ఉద్యమ విప్లవ నేత అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని అన్నారు. దేశం 78 ఏళ్లుగా సుభిక్షంగావర్ధిల్లుతుందనడానికి అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగమే ఇందుకు నిదర్శనం అన్నారు. కొందరు ఈ మధ్య మతోన్మాదులు భారతరాజ్యాంగానికి తూట్లు పొడువాలని కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుబోయిన అశోక్, మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు దార ప్రకాష్, మోర శేఖర్, మంద నాగయ్య, అంకమ్మ నరసింహులు, పుల్లబోయిన మల్లేశం, నేత సందీప్, మాల్తూం అశోక్, దేశభక్తిని నారాయణ, జింకి వినీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

**ఏకగ్రీవ గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.

# ఏడు గంగమ్మల జాతర



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి శాసనసభ్యులను ఆహ్వానం పలికిన గంగమ్మ కమిటీ అధ్యక్షులు కాసరం రమేష్.శ్రీకాళహస్తి పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఏడు గంగమ్మల జాతర సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని పెండ్లి మండపం గంగమ్మ కమిటీ అధ్యక్షులు కాసరం రమేష్ మరియు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు ఆహ్వానించడం జరిగింది, పై కార్యక్రమంలో కోరా రాజేష్, జజాల మురళి, బాబు నాయుడు,బద్రి,శరవణ, తుమ్మ బాల,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండలంలో మూడో విడతలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి విజయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు జిల్లా ఎన్నికల మాస్టర్ శిక్షకులు జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ పోలింగ్ రోజుకు ఒకరోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయం 9 గంటల లోపు చేరుకొని సంబధిత పోలింగ్ కేంద్రం యొక్క మెటీరియల్ను తీసుకుని చెక్ చేసుకోవాలి అనంతరం పోలీస్ ఎస్కార్ట్ సాయంతో జోనల్ ఆఫీసర్ వెంబడి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి అదే రోజు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి పోల్ డే రోజు ఉదయం 7 గంటలకు పోలింగ్ ను ప్రారంభించాలి మధ్యాహ్నం 1 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీలు వేయాలి అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి సమక్షంలో కౌంటింగ్ ను ప్రారంభించాలి. అదే రోజు పోలింగ్ పూర్తయిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తి చేసుకున్న తర్వాత బ్యాలెట్ బాక్స్ లను మెటీరియల్ను రిసెప్షన్ సెంటర్లో అందజేయాలి ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మాస్టర్ శిక్షకులు వరప్రసాద్ మండల విద్యాధికారి సత్యనారాయణ రావు లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం.

**పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు.అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి ఆరాధ్య దైవం అన్నారు. అభయాంజనేయ స్వామి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే.చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె.జితేందర్ గౌడ్, నాయకులు ఉమామహేశ్వర్, రాజు యాదవ్, దాసు, సుభాష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో “2 లక్షల”నగదు చోరీ

**అసాంఘిక శక్తుల కార్యకలాపాలకు**

**కేంద్ర బిందువుగా మారిన బోయిన్ పల్లి మార్కెట్ .?**

**అదృశ్య శక్తులు మార్కెట్లో రాత్రివేళల్లో మద్యం మత్తులో**

**చోరీలకు పాల్పడుతునట్లు సమాచారం.?**




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నిన్న శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మహేశ్వరం బాగా లింగం ట్రేడర్స్ (ఎంబిటి)బి:56 లో షాపులో ప్రవేశించి కౌంటర్ లో ఉన్న 2,30000/ రూపాయలు చోరీకి పాల్పడ్డారు.ఉదయాన్నే షాపుకు వచ్చిన యాజమాని కౌంటర్ లో నగదు కనిపించకపోవడంతో సీసీ కెమెరాల్లో గుర్తించి, రైతన్న ఖాతాలో జమ చేయాల్సిన నగదు దొంగల పాలు అవ్వడంతో ఆందోళనకు గురై వేంటనే తిరుమలగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారంఅందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ సేకరించి దర్యాప్తు మొదలెట్టారు.వీలైనంత త్వరగా నిందుతుడుని పట్టుకుంటామన్నారు. అలాగే చోరీకి పాల్పడ్డ వ్యక్తి రెగ్యులర్ ఎఫెండరా లేదా కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఇక బోయిన్ పల్లి మార్కెట్ లో రాత్రిళ్ళు తిరుమల గిరి పోలీసులు గస్తీ మరింతగా పెంచ్చుచున్నట్లు సమాచారం.అదిగాక షాపు యజమాని మాత్రం చోరీకి గురైన నగదు రైతుకు చెల్లించాల్సిన రుసుము పోవడంతో మనస్తాపానికి గురైనారు.అలాగే ఇన్నేళ్లల్లో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం ? ఏదేమైనా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ గత కొన్ని రోజులుగా వివిధ కారణాల వల్ల పాపులర్ అవుతోంది.(ఆత్మహత్య, నిరసనలు,చోరీలకు కేంద్ర బిందువుగా మారిన బోయిన్ పల్లి మార్కెట్).

## "రారాజుకు"ఏ నజర్ తగిలిందో

# రాజీనామాకు సిద్ధమయ్యాడు

- "అసోసియేషన్ కి చంద్రన్న రాజీనామా" ? - "రారాజు మనస్తాపం, అసోసియేషన్ కి రాజీనామా ?
- మనస్సున్న రాజుకు అవమానం,అందరి కోసం పోరాటం,మిగిలింది ఆరోపణల ఉయ్యాల.?
- అబద్దాల,నిజాలతో నిలువెత్తు దోపిడీ,అందరికి దూరం చంద్రారెడ్డి.? - "విమర్శల అస్త్రాలతో విసిగిపోయిన నిలువెత్తు మనిషి"






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో రోజుకో సినిమా చూపిస్తున్న మేధావులు.అసలు విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ లో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ 1978 లో రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.ఈ అసోసియేషన్ లో పలువురు ఉన్నత పదవులు అనుభవించిన మార్కెట్ పెద్దలు.అప్పట్లో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ మొట్టమొదటి సారిగా అధ్యక్షుడు గా సోమ గోవింద్ రెడ్డి బాధ్యత చేపట్టారు.తర్వత మోండా మార్కెట్ నుంచి బోయిన్ పల్లి మార్కెట్ గా రూపాంతరం చెందిన విషయం అందరికి తెలిసిందే!కానీ 2001 డిసెంబర్ 20న బోయిన్ పల్లి మార్కెట్ తిరుమల గిరి మండలంలో సర్వే నెంబర్ 82పీ లో 21 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్ ఉన్న విషయం కూడా తెలిసిందే.అయితే కాలక్రమేణా సోమ గోవింద్ రెడ్డి చనిపోయిన తర్వాత సోమ దేవేందర్ రెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించారు.ఆ తర్వాత జనరల్ సెక్రటరీ గా తలసాని శంకర్ యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే కానీ గత కొన్నేళ్లుగా ఆ హోదాకు న్యాయం చేసి ఆయన కూడా కాలం చేశారు.తద్వరా మళ్లీ ఎన్నికలలో కొన్ని మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి.సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా చంద్రారెడ్డి తెరమీదకు రావడంతో ఆయన్నే కార్యదర్శి గా ఎన్నికయ్యారు.ఇదంతా బాగుంటుంది,గాని గత కొన్ని రోజులుగా బోయిన్ పల్లి మార్కెట్లో జరుగుతున్న ఆసక్తికరమైన విషయాలు తెలిసిందే!కొందరు అసోసియేషన్ పెద్దలు ఈ మధ్య జరుగుతున్న మహేందర్ రెడ్డి విషయం పై పూర్తి స్థాయిలో అసోసియేషన్ పెద్దలు స్పందించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఒక పక్క పాలకమండలి పై ఒత్తిడి పెంచేందుకు అసోసియేషన్ కార్యదర్శి ఎటువంటి శ్రద్ధ వహించలేదని సాక్షాత్తూ అసోసియేషన్ అధ్యక్షుడు ఓ సందర్భంలో పేర్కొన్నట్లు సమాచారం.? అదిగాక మరికొందరు మార్కెట్లో ఇదే విషయాన్ని పదేపదే చర్చించడం మనస్తాపానికి గురై అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయాలని తీర్మానించుకున్న చంద్రారెడ్డి.?మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే "కుల ప్రాతిపదికన"మహేందర్ రెడ్డి కి సహాయం చేస్తున్నాడని,మార్కెట్లో పలువురు చర్చించడం ఆయనకు మనస్తాపానికి గురైనారు.అలాగే ఈ మధ్య రాత్ర,పగళ్లు మార్కెట్ లో ఎవ్వరూ ఇబ్బందులు ఎదుర్కోవద్దని అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి పై విమర్శలు వెల్లువెత్తుతుండడంఆయనను పదే పదే మనస్సును గాయపరిచిందనిఆయన సన్నిహితులు చెబుతున్నారు.కానీ బోయిన్ మార్కెట్ అసోసియేషన్ లో మసలం పుట్టింది అనడానికి చంద్రారెడ్డి రాజీనామా ఓ నిదర్శనం.ఏదేమైనా బోయిన్ పల్లి మార్కెట్ లో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే రేపటి భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది అనిపిస్తుంది. మరో విషయం ఏమిటంటే ఇప్పటికైనా అసోసియేషన్,కమీషన్ ఏజెంట్లు అందరూ కలిసి ఉంటే కానీ ఉన్న సమస్యలకు సర్జరీలు చేయలేరు ఒక పక్క బోయిన్ పల్లి మార్కెట్లో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో పాలకమండలి, అధికారులు వ్యవహారిస్తున్న తీరు శాపంగా మారిందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.ఈనేపధ్యంలో అసోసియేషన్ కీలకమైన వ్యక్తి రాజీనామా అందర్నీ కలిచి వేస్తుంది. మార్కెటుకు పెద్ద దిక్కుగా ఉండాల్సిన వాళ్ళు చిన్న సమస్యను రచ్చకు చేర్చి బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఒకే ఒక్కనికి అన్యాయం జరిగితే గత ఆరు మాసాలుగా నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్న సగటు వ్యక్తులకు ఏం జరుగుతుందో అందరూ చూస్తున్నారని, అలాగే గతంలో ఇలాంటి విషయాలు ఎప్పుడు కూడా తలత్తలేదన్నారు.గత రెండున్నర సంవత్సరాల నుంచి మార్కెట్ కి 'దోషం"ఏర్పడినట్లు తెలుస్తోంది ?ఈ దోష పరిహారం"ఉన్నతాధికారులు" జోక్యంతో సమస్య పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతూ సరికొత్త సమస్యలకు వేదిక అవుతున్న బోయిన్ పల్లి మార్కెట్. సామరస్యంగా వ్యవహారాన్ని చక్కపెట్టాల్సిన ప్రముఖులు పెండింగ్లో పెట్టడం సరైన విధానం కాదంటున్నారు.ఇక అసలు విషయానికి వస్తే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి రాజీనామా బోయిన్ పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్లకు ఇబ్బందే రేపు రేపు మరిన్ని ఆసక్తికరమైన విషయాలు తెరమీదకు రావచ్చు, రాకపోవచ్చు ఇప్పటికైనా మార్కెట్ అధికారులు స్పందించి జరుగుతున్న ఇబ్బందులు దఅష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో పునరావఅతం కాకుండా జాగ్రత్త పడుతే బాగుంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

# మితిమీరిన వేగం మింగేస్తుంది

- సెల్ ఫోన్ డ్రైవింగ్ పై చర్యలేవి.? - నగర రోడ్లపై మితిమీరిన వేగం, భయంకర శబ్ధాలతో టూవీలర్ల సర్కస్ ఫీట్లు
- పోలీసులకు కనిపించడం లేదా.? - సెల్ ఫోన్ డ్రైవింగ్ పై సజ్జనార్ ప్రకటన ఫలితాలిచ్చేనా.?
- పోలీసు యంత్రాగం చిత్తశుద్ధితో పనిచేస్తే 90-95 శాతం సెల్ ఫోన్ డ్రైవింగ్ దోషులే - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై చర్యలేవి.?







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు తీవ్రంగా పెరిగిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం మితిమీరిన వేగం, ఫోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడమేనని పలు నివేదికలు చెబుతున్ననువాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రాకపోను మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల భారీన పడుతునే ఉన్నారు.

### సెల్ ఫోన్ మాట్లాడుతూ..

ఫోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేయడం కొందరికి ఒక ప్యాషన్ గా మారింది. రోడ్డు భద్రతా నిబందలను తుంగలో తోక్కి ఒక చేతితో వాహణం నడుపుతు మెడలో సెల్ ఫోన్ పెట్టుకొని వాహణం నడపుచు రోడ్లపై ట్రాఫిక్ సమస్యలను సఅష్టిస్తు ఇతర వాహణ చోధకులకు అసౌక్ర్యాన్ని కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో ట్రాఫిక్ పోలీసులు అలసత్వం చూపడంతో ప్రమాధాల సంఖ్య పెరిగిపోతుందని పలువురు వాపోతున్నారు. ఇదే కాక నగర ప్రధాన రోడ్లపై టూవీలర్ వాహణాలతో మితిమీరిన వేగం, భయంకర శబ్దంచేస్తు సర్కస్ ఫీట్లతో ఇరత వాహణధారులకు భయానక పరిస్థితులను కలిగిస్తున్నను పోలీసులకు సోయిలేదు. ఇటీవల నగర పోలీస్ కమీషనర్ సజ్జనార్ సెల్ ఫోన్ డ్రైవింగ్ పై కఠిన చర్యలుంటాయని ప్రకటించడం హర్షధాయకమైనను, దీనిని అమలు చేయడంలో ఆశించినంత ఫలితాలను పోలీసులు రాబట్టలేక పోవడం గమనార్హం.సెల్ ఫోన్ డ్రైవింగ్ పై పోలీసులు చిత్తశుద్ధితో చర్యలు చేపడితే 90 —95 శాతం వాహణచోధకులు పట్టుబడడం ఖాయం. ఇక నగరంలో నిర్వీర్యమైన ట్రాఫిక్ పోలీసింగ్ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళణ చేయడంతో పాటు మరింత సమర్థవంతంగా సేవలందించే భాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతు వాహణం నడపడంతో వారికే కాక ఎదుటి వారికి కూడా ప్రమాధకరం పొంచి ఉంది. రోడ్లపై రోడ్డు భద్రత నిబందనలను ఉల్లంగించి సెల్ ఫోన్ మాట్లాడుతు వాహణం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఎంతైనా ఉందని పలువురు పాధాచారులు డిమాండ్ చేస్తున్నారు. రద్దీ సమయాలలో ప్రధాన కూడళ్ళ వద్ద సెల్ ఫోన్ మాట్లాడుతు, రీల్స్, సీనిమాలు, క్రికెట్ మ్యాచ్ లు చూస్తు డ్రైవింగ్ చేస్తు ట్రాఫిక్ కు అంతరాయ కల్పించే వారిపై ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మితిమీరిన వేగం మింగేస్తుంది..

ఈ మధ్య కాలంలో యువత బైక్లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తు అనేక ప్రమాధాలకు కేంద్రబిందువులుగా నిలుస్తుండడం అత్యంత ఆందోళన కలిగిచే విషయం. మితిమీరిన వేగంతో బైక్ నడపడం ఎంత ప్రమాదకరమో, దాని ద్వార సంభవించే అనర్ధాలను యువత పసిగట్టలేక పోవడం దురదఅష్టకరం. అలాగే అనుకూలించని పరిస్థితుల్లో అది తమ ప్రాణాల మీదకు తెస్తుందనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. రవాణాశాఖ వారిచే మితిమీరిన వేగాన్ని నియంత్రించే క్రమంలో ఎన్ని హెచ్చరికల బోర్డులు పెట్టినను వాటిని సైతం పెడచెవిన పెడుతున్న యువత వాయు వేగంతో తమ మోటార్ బైక్లను దౌడు తీయిస్తు ప్రమాధాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. పైగా నిబందనలకు విరుద్దంగా ఓకే బైక్పై ఒకరు,ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తు తమ ఇష్టం వచ్చిన రీతిలో సర్కస్ ఫీట్లు చేస్తు అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి నెట్టుకోవడమే గాక రోడ్డుపై నడిచే పాదచారులు, వాహనాలపై ప్రయాణించే వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండటం శోచనీయం. అయితే వేగ పరిమితికి విరుద్దంగా మితిమీరిన వేగతో వాహణాలను నడిపే వారిపై నిఘా పెట్టి వేగానికి చెక్ పెట్టేలా వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాగం పూర్తిగా విఫలమైదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఆక్కడక్కడ నామమాత్రంగా జరిమానాలు వసూలు చేస్తు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నాను పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని సమాచారం. ఇక తల్లిదండ్రుల హెచ్చరికలను సైతం బేఖాతర్ చేస్తున్న యువత మితిమీరిన వేగంతో తమ వాహణాలను నడిపి అనేక ప్రమాధాలను కొని తెచ్చుకుంటు తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భ శోకాన్ని మిగుల్చుతున్నారు. ఇక మద్యం సేవించి వాహనాలు నడిపడంతో ప్రమాధాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మద్యం సేవించి వాహణం నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాగం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మద్యం సేవించి వాహనాలు నడిపే విషయంలో కఠినతరమైన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది

### డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరం..

మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరం. ఇది చట్టపరంగా నేరమే కాక మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుంది. వాహనం నడిపే వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంది. మద్యం సేవించి వాహనం నడపడంతో వాహణ చోధకుడు సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకునే సామర్థ్యాన్ని కోల్పోతాడు. అయితే మద్యం సేవించి వాహణాలను నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడక్కడ బ్రీతింగ్ అనలైజర్లతో తనిఖీలు చేస్తున్నను దోషులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం ఉదాసీన వైఖరి చూపడంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. నిరంతర తనిఖీలలో భాగంగా రహదారులపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి, బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఏదిఏమైనా మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహణం నడపటం, సెల్ ఫోన్ మాట్లాడుతు వాహణం నడపటం వంటి అలవాటుకు పాదాక్రాంతం, బానిసవుతున్న యువతపై ప్రత్యేక దఅష్టితో నిఘా పెట్టి ముకుతాడు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఐబొమ్మ రవిని హీరోగా చూస్తున్నారు

### - హైదరాబాద్ అడిషనల్ పోలీస్ కమిషనర్




**హైదరాబాద్ (పశ్న న్యూస్)** ప్రముఖ పైరసీ వెబ్సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు రవి అరెస్టు తర్వాత పైరసీ సమస్యపై హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐబమ్మ అనేది పైరసీ సముదంలో ఒక బిందువు మాత్రమేనని, రవి అరెస్టుతో ఈ సమస్యకు పూర్తిస్థాయిలో ముగింపు పడినట్టు కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ అరెస్టుతో పైరసీ మొత్తం ఆగిపోతుందని భావించలేమని, ఇంకా ఎంతో మంది ఈ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కేసులో తమ పాత్ర గురించి వివరిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవడమే తమ బాధ్యత అని శ్రీనివాస్ అన్నారు. ఒక నేరం జరిగినప్పుడు అది చిన్నదా, పెద్దదా అనేది చూడమని, చట్టవిరుద్ధమైనది ఏదైనా నేరమేనని స్పష్టం చేశారు. అయితే కొన్ని యూట్యూబ్ ఛానెల్స్, పేక్షక వర్గాలు నిందితుడిని ఉచితంగా కంటెంట్ ఇస్తున్నాడనే కారణంతో 'హీరో'గా చూపించడాన్ని ఆయన తప్పుబట్టారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను పోత్రసహించవద్దని హితవు పలికారు.'మూవీ రూల్జ్' వంటి ఇతర పైరసీ వెబ్సైట్లపై పశ్నించగా, అవి ఇతర రాష్ట్రాల నుంచి పనిచేస్తుండవచ్చని ఆయన అభిపాయపడ్డారు. తెలుగు పరిశ్రమకు నష్టం వాటిల్లుతున్నందున, సంబంధిత పతినిధులు ఫిర్యాదు చేస్తే, ఆ ఆధారాలతో దర్యాప్తును ముందుకు తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఇక అన్ని రకాల నేరాలకు కేందంగా మారుతున్న టెలిగామ్ యాప్పై కేంద పభుత్వం ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇటీవలే 80–90 చైనీస్ యాప్లేను నిషేధించిందని గుర్తుచేశారు. చివరగా, "పైరసీ చేయడం, పైరసీ కంటెంట్ చూడటం రెండూ చట్టవిరుద్ధమే" అని పజలకు ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఐ–బమ్మ రవి అరెస్టు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కాకపోయినా, సినీ పరిశ్రమకు తాత్కాలికంగా కొంత ఊరటనిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ఇండియా కూటమి వెంటిలేటర్పై ఉంది

### - ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు



**శ్రీనగర్ (పశ్న న్యూస్)** 'ఇండియా' కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి పస్తుతం వెంటిలేటర్పై ఉందని ఆయన అభిపాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన పశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో పత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన పయత్నాలను ఒమర్ అబ్దుల్లా పస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. పస్తుతం పతిపక్ష కూటమి వెంటిలేటర్పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు.కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిపాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అద్భుతంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిపాయపడ్డారు. కేంద పభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాతాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

### - రేవంత్ రెడ్డి విహంగ వీక్షణం



**హైదరాబాద్ (పశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్పేటలోని ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' జరగనుంది. ఈ సదస్సు ఏర్పాట్లను రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ అంతర్జాతీయ ఆర్థిక సదస్సును నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న సదస్సులో వివిధ అంశాలపై 27 పత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి పముఖ పారిశామికవేత్తలు, సినీ, కీడా పముఖులు తరలి వస్తారు.గ్లోబల్ సదస్సు తెలంగాణ రాష్ట భవిష్యత్తుకు సంబంధించినదని, తమ విజన్ డాక్యుమెంట్ ద్వారా పపంచం దఅష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివికమార్క అన్నారు. గ్లోబల్ సమ్మిట్ వివరాలను మంత్రి శీధర్ బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్లో 27 సెషన్లు ఉంటాయని, వివిధ రంగాల నిపుణులు, నిష్ణాతులను ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఎయిర్లైన్స్ సమస్య త్వరలో పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమిట్కు వివిధ దేశాల పతినిధులు భారీ సంఖ్యలో వస్తారని వెల్లడించారు. ముఖ్య అతిథులకు సమస్య వస్తే పత్యేక విమానం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇలాంటి సదస్సు గతంలో ఎన్నడూ జరగలేదని భట్టివికమార్క అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588